రాగం: బృందావనసారంగ

తాళం: ఆది

తలపులోనసే దైవము వీడిగో
సులభము సులభము సోదించరో

1. ఇదే హరినామము ఇదే కొననాలికె
వదలక తలచితే వైకుంఠము
వెదకగ నేటికి వెడ పుణ్యము లింక
సదరము సదరము సాధించరో

2. కలదు దేహమిదె కలవివె ముద్రలు
వలెనని చేకొన్న వైకుంఠము
వొలసి కర్మముల బొరలగ నేటికి
కలిగెను కలిగెను కైకొనరో

౩. శ్రీవేంకటమదే శ్రీపతి వీడెగో
వావిరి గొలిచిన వైకుంఠము
భావించిచూచిన బ్రహ్మాదులకును
త్రోవయిదె త్రోవయిదె తొలగకురో